చేనేత వస్త్రాలను ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-నరసన్నపేట : నానాటికి అంతమైపోతున్న చేనేత వస్త్రాలను ప్రతీ ఒక్కరూ ప్రోత్సహించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హిస్టరీ, ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, డా.లత మాట్లాడుతూ చేనేత రంగానికి శ్రీకాకుళం జిల్లా ప్రముఖ ప్రాధాన్యతనిస్తుందని, సన్నని వస్త్రాలు; ఖద్దరు వస్త్రాల తయారీలో మన జిల్లా మొదటి స్థానాన్ని పొందుతుందని తెలిపారు. ప్రతీ ఒక్క విద్యార్థి తమ వంతుగా వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలను ధరించి, ఆ రంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, ఎం.శాంతిహేమ్, అధ్యాపకులు, పి.సి.హెచ్.వేంకటేశ్వరరావు, శ్రీవిద్య, పరమేశ్వరరావు, పి.త్రినాధరావు, కె.రెయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

జె.సి.ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : విద్యార్థులో ఉండే ప్రతిభను వెలికి తీసేలా జె.సి.ఐ జాతీయ స్థాయిలో టాలెంట్ టెస్ట్‌ను నిర్వహిస్తుందని స్థానిక జె.సి.ఐ క్లబ్ అధ్యక్షుడు స్వరూప్‌కుమార్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఆదిత్య కళాశాల, రవీంద్రభారతి పాఠశాలల్లో టెస్ట్ నిర్వహించారు. తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వరకూ చదువు తున్న విద్యార్థులు ఈప్రతిభా పరీక్షలకు అర్హులను తెలిపారు. జాతీయ స్థాయిలో నలభై వేల రూపాయల మొదటి బహుమతి, రెండవ బహుమతిగా 20వేలు, మూడవ బహుమతిగా 10వేల రూపాయలు, జోనల్ స్థాయిలో వరుసగా రూ॥7,500/-లు, రూ॥5లేలు, రూ॥ 3వేలను బహుమతులుగా ఇవ్వడంతో పాటు ప్రశంశా పత్రాలు కూడా అందివ్వనున్నట్లు జె.సి.ఐ ప్రతినిధులు తెలిపారు. స్థానికంగా నిర్వహించిన టెస్ట్‌కు 180మంది విద్యార్థులు హాజరవ్వగా ఉత్తమ ప్రతిభ చూపిన వారిని ఎంపిక చేసి ధృవీకరణ పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు గోరు దిల్లేసు, విద్యా సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.



ఐటిఐ విద్యార్థులకు 9న అప్రెంటిస్ మేళా

జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ ఎండ మోహనరావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జిల్లాలో వివిధ ట్రేడుల్లో తీర్ణులైన విద్యార్థులు, ఫలితాల కోసం వేసి చూస్తున్న విద్యార్థులకు అప్రెంటిస్ మేళ ఈ నెల 9న నిర్వహిస్తున్నట్లు, జిల్లా డిఎల్టిసి ఐటిఐ అసిస్టెంట్ డైరెక్టర్ ఎండ మోహనరావు తెలిపారు. సర్వో డ్రైవ్స్ ప్రయివేటు లిమిటెడ్ హైదరాబాద్ సంస్థ వారు నిర్వహిస్తారని, ఫిట్టర్ 300 మందికి అవకాశం ఉంటుందని, ఎలక్ట్రీషియన్ 300, ఎలక్ట్రానిక్, మెకానిక్ 100, వెల్డర్ 25 మందికి ఉంటుందని ఆయన తెలిపారు. ఉత్తీర్ణులైన, ఫలితాలు కోసం వేచి చూస్తున్న విద్యార్థులు మేళాకు హాజరు కావచ్చునని ఆయన తెలిపారు. అప్రెంటిషిప్‌కు ఎంపికైన విద్యార్థులకు నెలకు 13,500 రూపాయలు తో, ఈఎస్ఐ వంటి సదుపాయాలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల తొమ్మిదో తేదీన శ్రీకాకుళం రిమ్స్ బలగఆసుపత్రి వద్ద గల ప్రభుత్వ ఐటిఐ వద్దకు ఉదయం10 గంటలకు హాజరుకావాలని ఆయన కోరారు. హాజరయ్యే అభ్యర్థులు 25 సంవత్సరాలు లోపు ఉండాలని, 10 వ తరగతి లో 58 శాతం ఉత్తీర్ణులైన వారు, బయోడేటా, నిజ ధ్రువపత్రాలు, జిరాక్స్ కాపీలు తో హాజరు కావాలని కోరారు. ముందుగా రాత పరీక్ష, తర్వాత ఇంటర్వ్యూ ఉంటుందని ఆయన తెలిపారు.

సౌదీ అరేబియాలో చిక్కుకున్నవారిని క్షేమంగా తీసుకురండి

కేంద్ర విదేశాంగ మంత్రికి ఎంపీ రామ్మోహన్‌నాయుడు వినతి



విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: జిల్లాలోని వజ్రపు కొత్తూరు మండలంకి చెందిన బతుకు తెరువు కోసం సౌదీ అరేబియాలోని జిద్దాకు వెళ్లిన వారు 4 నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అందులో 14 మంది వీసా గడువు ముగియడంతో అక్కడ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారిని క్షేమంగా స్వస్థలాలకు తీసుకురావటానికి చర్యలు తీసుకోవాలని, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర విదేశాంగ మంత్రి సుబ్రమణ్యం జయశంకర్‌ను కోరారు. ఈమేరకు మంత్రి కార్యాలయం కలిసి సోమవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుంచి చాలా మంది ఇతర దేశాలకు వలసకార్మికులుగా వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. జీతాలు ఇవ్వక అక్కడి కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, జిద్దా లో చిక్కున్న వారిని సురక్షితంగా తీసుకు రావటానికి అక్కడ భారత్ ఎంబసీ ద్వారా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీని పై మంత్రి సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీ తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో గోవింద్ పాపారావు ఉన్నారు.

రెండు జిల్లాల స్థాయి క్విజ్ పోటీలలో బివికే విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-కవిటి: ఇటీవల విజయనగరంలో సంభాగ్ స్థాయిలో నిర్వహించిన (శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు) బి.వి.కె పాఠశాలల పరిధిలో సంస్కృతి బోధ పరియోజన ప్రశ్న మాంచ్ (క్విజ్ పోటీ) లో ఆర్ష విజ్ఞాన భారతి కవిటికు చెందిన విద్యార్థులు శిశు వర్గ (4, 5తరగతులు), బాలవర్గ (6, 8తరగతులు) స్థాయికి చెందిన విద్యార్థులు ప్రథమ స్థానం పొందారు. ఈకార్యక్రమంలో భారతీయ విద్యా కేంద్రం శైక్షణిక ప్రముఖ్ ఎస్‌విఎన్‌సిహెచ్ శర్మ,దిక్కల రాజశేఖర్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు. రెండు జిల్లాల స్థాయిలో క్విజ్ పోటీలలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న విద్యార్థులకు పాఠశాల కరెస్పాండెంట్ పూడి రామారావు, ప్రధానాచార్యులు అనిల్, పాఠశాల ఎస్ జె పి ప్రముఖ శిరీష, పాఠశాల ప్రబంధకారిని, అధ్యాపక సిబ్బంది విద్యార్థులను అభినందనలు తెలియజేశారు.

అనురాగ నిలయం చిన్నారులకు అల్పాహారం అందజేత

విశాలాంధ్ర-రణస్థలం: వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షులు, పొనుగంటి చైతన్య, పుట్టినరోజు సందర్భంగా, శ్రీకాకుళం నగరంలోని శాంతా కళ్యాణ్ అనురాగ నిలయం. అనాధ శరణాలయం (బాల బాలికలు) నాగజ్యోతి ఆనంద నిలయం. వృద్ధాశ్రమంలో ఉన్న చిన్నారులకు, వృద్ధులకు, ఉదయం అల్పాహారం వడ్డాది పాణి కుమార్ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ, విద్యార్థి విభాగం, జోనల్ ఇన్ ఛార్జ్, శ్రీకాకుళం జిల్లా పార్వతీపురం జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లాల ఇన్‌చార్జి ఆల్పాహారం అందజేశారు.

టిడిపితోనే మహిళలకు ఆర్థిక అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర-జలుమూరు: తెలుగుదేశం పార్టీతోనే మహిళలకు ఆర్థిక అభివృద్ధి సాధ్యమని మాజీ జెడ్పిటిసి బగ్గు సుగుణమ్మ అన్నారు. జలుమూరు మండలం కూర్మనాధపురంలో భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో స్థానిక మహిళ టీడీపీ నేతలతో కలిసి ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు కలిగే మంచిని ప్రజలకు తెలియజేశారు.

గ్రామాలు అభివృద్ధి చెందాలనేది జగన్ ఆశయం : మంత్రి డాక్టర్ సీదిరి



విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు : గ్రామాలు అభివృద్ధి చెందాలనే ఆశయంతో సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. సోమవారం మండలం పొల్లాడ నుండి దబ్బలపాడు వరకు ఎఐబి-1బి నిధులు రూ. 34.50 లక్షలతో నిర్మించనున్న 1.4 కి. మీ రహదారి పనులకు సోమవారం శంకుస్థాపన, అనంతరం జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలను పంపిణీ చేసారు. సర్పంచ్ అట్టాడ గోవిందరావు (గోపి) ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మంత్రి అప్పలరాజు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు అన్నారు. గత ప్రభుత్వాల హాయంలో ఇంతటి అభివృద్ధిని చూసామా అన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పరుగులు పెడుతుంది అన్నారు. జగనన్న శాశ్వత భూహక్కు పథకం ద్వారా భవిష్యత్తులో భూవివాదాలకు అవకాశం ఉండదు అన్నారు. స్వామిత్వ ద్వారా గ్రామ కంఠం పరిధిలోని ఇళ్లకు కూడా హక్కులు కల్పించబడతాయి అన్నారు. ఈ హక్కు పత్రం ద్వారా బ్యాంకు లో రుణం పొందడానికి అవకాశం కలుగుతుంది అన్నారు. జగనన్న ప్రవేశ పెట్టే పథకాల కోసం దేశవ్యాప్తంగా దృష్టి సారించే విధంగా రూపకల్పన చేయడం సిఎం జగన్ కే సాధ్యమన్నారు. చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టి 2014లో అధికారంలోకి వచ్చారని, 2024 లో మళ్లీ అధికారం కోసం జిమ్మిక్కులు చేస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా గమనించి తిప్పి కొట్టాలి అన్నారు. చంద్రబాబు ఎన్ని పగటి కలలు కన్నా 2024 లో జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అన్నారు. గత నాలుగేళ్లుగా శివారు భూములకు వంశధార నీరు గగనమవుతుంది...ఈ సమస్య పై హామీ ఇవ్వాలని సర్పంచ్ అట్టాడ గోపి మంత్రి అప్పలరాజు ను కోరగా ఆ విషయంపై స్పందించడానికి మంత్రి నిరాకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రణాళిక సంఘం మాజీ సభ్యుడు హనుమంతు వెంకటరావుదొర, ఎంపీపీ ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్, జడ్ పిటిసి ప్రతినిధి పి. శ్రీను, ఎంపీటీసిలు పి. జయరాం, మాకయ్య, డిఎల్ పిఓ ఐవి రమణ, ఎంపీడీఓ సిహెచ్. ఈశ్వరమ్మ, డీటీ వాయిలపల్లి గిరిరాజ్, ప్రగడ మల్లేశు, ప్రగడ అశోక్, మోహన్, కొండయ్య, మాజీ సర్పంచ్ కేశవరావు, టంకాల మల్లేశ్వరరావు, మల్లా ఈశ్వరరావులు పాల్గొన్నారు.

ఈనెల 9న కలెక్టరేట్‌ల వద్ద ధర్నా : కిసాన్ మోర్చ పిలుపు

విశాలాంధ్ర-గార: కేంద్ర ప్రభుత్వం అనుసరించిన రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ ఈనెల 9వ తేదీన కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా జరపాలని సంయుక్త కిసాన్ మోర్చ పిలుపునిచ్చింది. సోమవారం కా. ఎన్ఆర్ దాసరి క్రాంతి భవన్లో ఎస్ కే యం ఆధ్వర్యంలో తాండ్ర. ప్రకాష్ రావు అధ్యక్షతన జరిగిన సదస్సులో రైతు సంఘం జిల్లా నాయకులు బలగ శ్రీరామ్మూర్తి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే. మోహన్ రావు, రైతు కూలీ సంఘం నాయకులు సురేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం. వి రమణ, జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల. అజయ్ కుమార్, సన్నసెట్టి. రాజశేఖర్ లు మాట్లాడుతూ.. క్విట్ ఇండియా రోజైన ఆగస్టు 9వ తేదీన క్విట్ కార్పొరేట్ ఇండియా పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలకు ప్రజలంతా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే జిల్లా కలెక్టర్ మండల తహసీల్దారుల ఆఫీసుల వద్ద ధర్నాల నిర్వహించి రాష్ట్రపతికి వినతి పత్రాన్ని అధికారుల ద్వారా అందజేస్తామని వారన్నారు. మోడీ ప్రభుత్వం గత సంవత్సరం రైతు వ్యతిరేక నల్ల చట్టాలు రద్దు చేస్తూ అన్ని పంటల కు మద్దతు ధరల గ్యారంటీకి చట్టం చేస్తామని, విద్యుత్ చట్ట సవరణ బిల్లుని అమలు చేయమని, ఢిల్లీలో జరిగిన రైతు పోరాటంలో రైతుల మరణానికి కారణమైన వారిపై చర్యలు తీసు కుంటామని రైతులకు ఇచ్చిన హామీని ఇప్పటికీ అమలు జరపకపోవడంతో ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేయవలసిన అవసరం ఉన్నదని వారన్నారు. ఆగస్టు 14వ తేదీన గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు జరిపి ఆగస్టు 15న జాతీయ జెండా ఆవిష్కరణ చేయాలని సదస్సు పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో కే.కొండయ్య, చిక్కాల. గోవింద రావు, డోల. శంకర్రావు, అప్పారావు, కే. బాలాజీ రావు, తమ్మినాన. భాస్కరరావు, కే. కొండయ్య, టి. నందోదు, బి.రామకృష్ణ. కర్రి.సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

కులాలపై కపట ప్రేమ కట్టిపెట్టండి

- మీ పాలనలో కంటే బీసీలకు సీఎం జగన్ రెట్టింపు మేలు చేశారు
- టీడీపీ ప్రభుత్వంలో వెనుకబడిన కులాలను పట్టించుకున్నారా?
- ఎంపీ రామ్మోహన్ నాయుడుకు వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు ఎం.వి స్వరూప్ హితవు

విశాలాంధ్ర-అరసవల్లి: ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎంపీ రామ్మోహన్ నాయుడు శిష్టకరణ, అరవల, పొండి. కళింగ వైశ్య కులాలపై చూపిస్తున్న కపట ప్రేమను కట్టి పెట్టాలని వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు ఎం.వి స్వరూప్ అన్నారు. నగరంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలే రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా వెనుకబడిన కులాలుగా మిగిలిపోయిన సొండి, శిష్టకరణ, అరవల, కళింగ వైశ్య కులాల విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయ ప్రాధాన్యం కల్పించే దిశగా ఆనాడు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి బీసీల్లో చేర్పించారని తెలిపారు. అనంతరం ఈ కులాలను ఓబీసీలో చేర్పించే దిశగా 2020లో సీఎం జగన్మోహనరెడ్డి ఆ కులాల సమగ్ర నివేదిక పొందుపరిచి రెండు లేఖలను సంబంధిత కేంద్ర మంత్రులకు పంపించారని వివరించారు. ఇదే విషయాన్ని ఎంపీ రామ్మోహన్ నాయుడుకు కూడా తెలియపరుస్తూ లేఖలో తెలిపారు. అయితే ఇది తెలిసినా కూడా ఎంపీ రామ్మోహన్నాయుడు రాజకీయ లబ్ది కోసం తమ పార్టీకి చెందిన కొందరు కులసంఘ నాయకులను తీసుకువెళ్లి ఎన్సీబీసీ ఎదుట ప్రెస్మీట్లు పెట్టడం హాస్యాస్పదం కాదా అన్నారు. జగన్మోహనరెడ్డి కేంద్రానికి లేఖ పంపలేదని చెప్పడం చూస్తే ఎంపీ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు. కుల సంఘ నాయకులను మభ్యపెట్టేందుకు కేంద్ర మంత్రులను కలుస్తూ ఎంపీ ఫోటోలు దిగుతున్నారని, దీని వలన కులానికి ఏమైనా మేలు జరుగుతుందా అని ప్రశ్నించారు. కులానికి మేలు చేస్తున్నారా? రాజకీయ లబ్ది కోసమే ఇటువంటి పగటి వేషాలు వేస్తున్నారా అని ప్రశ్నించారు. ఓబీసీలో చేర్చడం అంటే ఇది చాలా సున్నితమైన విషయమని, ఓబీసీలో చేర్చడం కేంద్ర పరిధిలో ఉంటుందని మీకు తెలియదా ఎంపీ అని చెప్పారు. ఎన్సీబీసీ ఎదుట పసుపు చొక్కాలు, కండువాలు ధరించి మీ హడావిడి చూస్తుంటే ప్రతి విషయాన్ని రాజకీయం చేయడంలో మీరు సిద్ధహస్తులని అర్థమవుతోందన్నారు. పొందర, శిష్టకరణ, అరవల, కళింగ వైశ్యులను ఓబీసీ చేర్చి ఆ కులాల్లోని పేదలను అభివృద్ధి చేసే దిశగా సీఎం జగన్మోహనరెడ్డి అడుగువేస్తుంటే, మీరు తమ రాజకీయ లబ్దికోసం కులాలకు అన్యాయం చేస్తారా అంటూ మండిపడ్డారు. బీసీలకు 1,56,053 కోట్ల రూపాయలు ఈ నాలుగేళ్లలో డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఇచ్చిన ఘనత వైసీపీకే దక్కుతుందన్నారు. టీడీపీ హయాంలో కంటే వైసీపీ హయాంలోనే మూడు రెట్లు బీసీలకు ఎంతో న్యాయం జరిందని తెలిపారు. అలాగే బీసీలకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పిస్తూ ఆరుగురు ఎంపీలకు, నాలుగు రాజ్యసభ ఎంపీలకు, 11 రాష్ట్రమంత్రులు, 12 రాష్ట్ర ఎమ్మెల్సీలుగా అవకాశం కల్పించిన గొప్ప మానవత్వం ఉన్న ముఖ్యమంత్రి సీఎం జగన్మోహనరెడ్డి అని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో పర్యటించనున్న ఎన్సీబీసీకి పార్టీలకతీతంగా సహకరించి వెనుకబడిన కులాలకు న్యాయం జరిగేలా సహాయం అందించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రత్నాల నర్సింహమూర్తి, నక్క రామరాజు, గుండ హరీష్, ద్వారపు అజిత్, పిల్లల రామకృష్ణ, కర్నేని హరి, సత్తిరాజు, మట్ట నగేష్ రాజు, తిరగడి లక్ష్మణ కుమార్, కనపల తేజ, సీపాన రామారావు, హేమంత్, ఎస్ శ్రీనివాస్, ఆర్ భాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

గంగువాడ హైస్కూల్ టెన్త్ టాపర్‌కి రామరాజు విద్యా పురస్కారం

విశాలాంధ్ర-పాతపట్నం: మండలం గంగువాడ గ్రామంలో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వర్ధంతి సందర్భంగా గంగువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. ఆర్. వల్లభరావు అధ్యక్షతన, పాతపట్నంకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో 2022 - 2023 విద్యా సంవత్సరంలో గంగువాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి టాపర్ అయిన ముదిలి రత్నకుమార్ కు రామరాజు విద్యా పురస్కారము, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ వారి 82వ వర్ధంతి సందర్భంగా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థికి ట్రస్టు తరుపున వెయ్యి రూపాయలు నగదు పురస్కారం ముఖ్య అతిథులు చేతులు మీదుగా అందజేశారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ముఖ్య అతిధులు చేతులు మీదుగా బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.ఆర్.వల్లభరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి, కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని అన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి జాతీయ నూలుపోగులు వేసి నివాళులర్పించడం అయినది. ఈ సందర్భంగా ముఖ్య అతిధి రిటైర్డ్ గ్రేడ్ వన్ తెలుగు పండితులు బందన శ్రీనివాసరావు మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతిని అందుకున్నాడు. నోబుల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి రవీంద్రనాథ్ ఠాగూర్. రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన జనగణమనను రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబు రాజేంద్రప్రసాద్ 1950 జనవరి 24న జాతీయగీతం గా ప్రకటించారన్నారు భారతదేశానికి జాతీయ గీతాన్ని అందించిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. షణ్ముఖరావు యు చంద్రావు ఆర్.తారకేశ్వరరావు వి. శంకర్రావు ఎం. వాసుదేవరావు, డి లక్ష్మణరావు,ఎం శారద, జె శశివర్ణ వై. సుందరమ్మ, కే శ్యాంసుందర్రావు, డి బాలమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యతతో కూడిన పరిష్కారం చూపించాలి - కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: స్పందనలో వచ్చిన ఆర్జీల సత్వర పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని, అటువంటి కార్యక్రమానికి అధికారులు తప్పక హాజరు కావాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పలువురు ఆర్జీదారుల నుండి సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకొని వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందనకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. స్పందన వినతులు పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సమస్యలకు పరిష్కారం చూపించే భాధ్యత అధికారులపై ఉందనే విషయాన్ని గుర్తించాలన్నారు. స్పందనలో వచ్చిన వినతుల పరిష్కారంలో అలక్ష్యం వహించకుండా నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. శాఖల వారీగా స్పందన వినతులు పరిష్కారం పై సమీక్షించిన కలెక్టర్ నిర్దేశిత సమయం తదుపరి కూడా దరఖాస్తులు పెండింగులో ఉన్నాయని నిర్దేశిత సమయం అనంతరం రీ ఓపెన్ అవుతున్నాయని అలా జరగ కుండా సత్వరం పరిష్కరించాలని, నాణ్యతతో కూడిన పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 205 అర్జీలు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఇంచార్జ్ డి.ఆర్.ఓ మురళీకృష్ణ, డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకట్ రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, డిఎస్.ఓ వెంకటరమణ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి బి. మీనాక్షి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బహుళ ప్రయోజన గుర్తింపు

- నేటి నుంచి ప్రాంతాల వారి పరిశీలన
- ఎంపీ కింజరాపు చొరవతో గుర్తింపు కేంద్రాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: దివ్యాంగుల మరియు వయోవృద్ధుల బహుళ ప్రయోజన గుర్తింపు కార్యక్రమంలో వారికి అనుకూలమైన పరికరాలు అందించేందుకు ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు చొరవ చూపించడంతో జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఉన్న దివ్యాంగులను వయోవృద్ధులను గుర్తించి వారికి పరికరాలు అందజేయనున్నారు. ఆగస్టు 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు నియోజకవర్గ కేంద్రాల్లో అలిమ్ కో (ఏఎల్ఐఎంసిఓ) ప్రతినిధులు గుర్తించనున్నారు. గతంలో మొదటి విడత పంపిణీ ప్రక్రియకు సంబంధించి 2019 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఒక జీఓ ఇచ్చింది. తరువాత 2020 ఫిబ్రవరిలో అలిమ్ కో (ఏఎల్ఐఎంసీఓ) దీనికి సంబంధించి ఒక గుర్తింపు కార్యక్రమం ఆన్లైన్ లో నిర్వహించారు. జిల్లాలో దీని ద్వారా 4,247 మందిని గుర్తించారు. వీరిని గుర్తించేందుకు సుమారు 2.9 కోట్లు ఖర్చయింది. దీనికి సంబంధించి నిధులు చాలనందున రామ్మోహన్ నాయుడు ఎంపీ నిధుల ద్వారా 30లక్షల 60 వేలు విడుదల చేశారు. దీంతో 255 మందికి అదనంగా ఈ వాహనాలు(పరికరాలు) ఇవ్వటం జరిగింది. ఈ ప్రయోజనాలు ఆశించిన వారు ఎక్కువమంది ఉండటంతో ఎంపీ జిల్లా పర్యటనలో సంబంధిత కేంద్ర మంత్రిని నిధులు మంజూరు కోసం పలుమార్లు దరఖాస్తు చేశారు. ప్రయోజనాలు కావాలనె వారిని గుర్తించారు. కేంద్ర మంత్రి కూడా ఈ విషయం ప్రాముఖ్యత గుర్తించి మళ్ళీ కొత్తగా డ్రైవ్ శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించమని ఆదేశించారు. ఇందుకు గాను మన జిల్లా కలెక్టర్ కూడా, అలిమ్ కో (ఏఎల్ఐఎంసీఓ) వారి సహాయంతో ఈ నెల 8న శ్రీకాకుళం, నరసన్నపేట నియోజకవర్గాలకు సంబంధించి అంబేద్కర్ ఆడిటోరియం వద్ద ఈ శిబిరం నిర్వహించబడుతుంది. 9వ తేదీన ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాలకు సంబంధించి ఆమదాలవలసలో వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఈ శిబిరం నిర్వహించబడుతుంది. 10వ తేదీ న పాతపట్నం, టెక్కలి నియోజకవర్గాలకు సంబంధించి పాతపట్నం వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద ఈ శిబిరం నిర్వహించబడుతుంది. 11వ తేదీన, ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాలకు సంబంధించి పలాస మండల్ పరిషత్ కార్యాలయం వద్ద ఈ శిబిరం నిర్వహించబడుతుంది. జిల్లాకు చెందిన అర్హులంతా తమ పరిసర ప్రాంతాల్లో నిర్వహించనున్న శిబిరాల్లో సంబంధిత ధ్రువపత్రాలను చూపించి, దరఖాస్తు చేసుకోవడంతో పాటు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు పిలుపునిచ్చారు. దివ్యాంగులు వయోవృద్ధులు వారి ప్రత్యేక అవసరాలకు సంబంధించిన పరికరాలను అందుకునేందుకు సంబంధిత కేంద్రాల్లో అన్ని ధ్రువపత్రాలతో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

జిల్లాలో జరుగుతున్న మెడికల్ మాఫియాపై చర్యలు తీసుకోండి

స్పందనలో జిల్లా కలెక్టర్‌ని కోరిన ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-గార : జిల్లాస్థాయిలో జరుగుతున్న మెడికల్ మాఫియాను నిలువరించేందుకు చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు కోరారు. జిల్లా గ్రీవెన్స్‌లో సోమవారం కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆసుపత్రులలో టెస్టులకు సంబంధించిన ధరల పట్టికను డిస్ప్లే చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా వేలాది రూపాయలను వసూలు చేస్తున్నారని, ఒకేరకమైన పేర్లతో అక్షరాలు మార్చి నాసిరకం బోగస్ మందులను విచ్చలవిడిగా విక్రయిస్తూ, ఫార్మా కంపెనీలు, మెడికల్ ఏజెన్సీలు పెద్ద ఎత్తున కమిషన్లు ఇస్తూ కొన్ని రకాల మందులను మాత్రమే మెడికల్ షాపుల్లో, హాస్పిటల్లో అందుబాటులో ఉంచుతున్నారని, సేవా దృక్పథాన్ని పక్కనపెట్టి వ్యాపార దృక్పథంతో పేద, బడుగు బలహీనవర్గాల ప్రజల అమాయకత్వాన్ని అలుసుగా తీసుకొని లక్షలాది రూపాయలు దండుకుంటున్న పరిస్థితి జిల్లా కేంద్రంలో ఉందని, హాస్పిటల్స్,ల్యాబ్, మెడికల్ షాపులు ఏజెన్సీలపై దాడులు నిర్వహించి చర్యలు తీసుకోవాలని జిల్లా స్థాయిలో ఉన్న మెడికల్ మాఫియా అరికట్టేందు కు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు రాము, కర్ణ వీరుడు, సాంబ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సంతబొమ్మాళి గ్రామంలో పద్మశాలి కులస్తులు ఏకమై చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఖాదిబండార్ వద్ద జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి, చేనేత విప్లవ సూరీడు ప్రగడ కోటయ్య పూలమాలలు వేశారు. చేనేత కార్మికుల సీనియర్ నేతన్నలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి డైరెక్టర్, బిసి సాధికారసమితి కూచెట్టి కాంతారావు, పద్మశాలి నేతలు పప్పు కృష్ణారావు, పేరిశెట్టి ధశరథ, రామకృష్ణ, చిన్నయ్య, అప్పోజీ, కానూరు ఆనందరావు, మొండి రాము, బోడెన్న, వీరాస్వామి, కుచెట్టి భానుప్రకాష్,, పద్మశాలి కుటుంబసభ్యులు, యువకులు పాల్గొన్నారు.

పలాస కాశీబుగ్గ లయన్స్‌కు ఐదు అవార్డులు

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ లయన్స్‌క్లబ్‌కు ఐదు అవార్డులు లభించాయి. ఆదివారం రాత్రి విశాఖపట్నం గ్రీన్‌పార్కు హెూటల్‌లో జరిగిన అవార్డు ప్రధానం కార్యక్రమంలో పలాస కాశీబుగ్గ లయన్స్‌క్లబ్‌కు ఐదు అవార్డులు అందజేశారు. ఈ అవార్డులను లయన్ నెమలిపురి అప్పారావు క్లబ్ తరుపున ఈ ఐదు అవార్డులను అందజేశారు. కణితీస్ ఐటిఐలో నిర్మాణంలో ఉన్న హాస్టల్ శాశ్విత ప్రాజెక్టు ఒక అవార్డు, ఏప్రిల్‌లో జరిగిన మెంబర్షిప్‌కు అవార్డు, బ్లడ్ డొనేషన్‌కు అవార్డు, సెక్రటరీగా తన విధులు నిర్వహించినందుకు అవార్డు, ఎంజెఎఫ్‌గా చేరినందుకు లయన్ శారద రాజేష్ దేవరకొండకు ఒక అవార్డులు అందజేసినట్లు తెలిపారు. ఈ అవార్డులు అందుకున్న మిగతా క్లబ్ లయన్ మెంబర్స్ అభినందనలు తెలిపారు.

ఆరుగురు పేకాటరాయుడ్లు అరెస్ట్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలోగల దుప్పిలపాడు గ్రామ సమాపంలో కొండవద్ద పేకాట జరుగుతుందని స్థానికుల సమాచారం మేరకు పేకాట శిబిరం పై తన సిబ్బందితో సహా సోమవారం దాడి చేయగా సంఘటన స్థలంలో ారుగురుకు అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 50వేలు నగదును స్వాదీనం చేసుకున్నామని స్థానిక ఎస్సై షేక్ మహమ్మద్ ఆలీ తెలిపారు. ఈ మేరకు ఏడుగురు జూదరులను అరెస్ట్ చేసి వారిపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

పొలంబడి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల:మండలం గొలివివాని పేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పొలంబడి కార్యక్రమాన్ని నిర్వ హించారు. సిబ్బంది మాస్టర్ ట్రైనర్ లక్ష్మనాయుడు మాట్లాడుతూ ప్రతివారం కూడా క్రమం తప్పకుండా పొలంబడిలో ప్రకృతి వ్యవసాయ శిక్షణ తరగతులను రైతులకు ఇస్తున్నామని అన్నారు. దీనివలన రైతులకు పంట ల్లో వివిధ దశలలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిని ఏ విధంగా చేయాలి అలాగే పంటకు ఏదైనా తెగులు, పురుగులు ఆశించినట్లయితే వాటి నివారణకు కషాయాలు పిచికారి పలు అంశాలను వివరిస్తున్నామని అన్నారు. ప్రస్తుతం రైతులు వరి పంట సాగులో భాగంగా పంటలో రాజీలేని సూత్రాలను వాటి ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు గొలివి రామకృష్ణ పాల్గొన్నారు.

ఈక్రాప్ట్ నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఖరీఫ్ 2023-24 పంట కాలానికి సంబంధించి ఈ క్రాప్ నమోదు తప్పనిసరి అని ఇది రైతుకు లాభదాయకమని మండల వ్యవసాయ అధికారి ఎం మోహన్ రావు తెలిపారు. ఇందులో భాగంగా మండలంలోని శ్రీనివాసాచార్యులపేట ఆర్ బి కే పరిది లో గల అక్కులపేట గ్రామాల్లో సోమవారం ఈక్రాప్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈక్రాప్ నమోదు చేసుకోవడం వలన సున్న వడ్డీ పంట రుణాలు, పంటల బీమా, పంటల నష్ట పరిహారం, మద్దతు ధరకే పంటల అమ్మకం చేసుకోవచ్చును. రైతు లందరూ వారికి సంబంధించిన రైతు భరోసా కేంద్రాలలో ఈ క్రాప్ నమోదు చేసుకోమని సుచించడమైంది. ఈ కార్యక్రమంలో వీహెచ్ఏ పి జగదీ శ్వరరావు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర - హిరమండలం : మండలకేంద్ర మైన హిరమండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల (హైస్కూల్)కి చెందిన విద్యార్థి దుడ్డు భరత్ మణి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో సీటు సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం టి కేశవరావు సోమవారం తెలిపారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ ఈఏడాది 2023 మార్చి లో జరిగిన పదో తరగతి పరీక్షల్లో భరత్ మణికి 561 మార్కులు వచ్చినట్లు చెప్పారు. ట్రిపుల్ ఐటీ తొలి విడత కౌన్సెలింగ్‌లో ఇప్పటికే పాఠశాలకు చెందిన ఐదుగురు విద్యార్థులు సీట్లు పొందారని, రెండో విడతలో భరత్ మణి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. హెచ్ ఎంటి కేశవరావు, పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయ సిబ్బందితోపాటు హిరమండలం చిన్నకోరాడవీధిలోని పలువురు భరత్ మణిని అభినందించారు.

ఘనంగా తల్లిపాల వారోత్సవాలు

విశాలాంధ్ర - మందస : మండలం మందస-1, కిల్లోయి సెక్టార్లలో తల్లిపాల వారోత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక అంగన్వాడీ ప్రాజెక్టు అధికారి కె.వసుందారదేవి మాట్లాడుతూ తల్లిపాలు వలన పిల్లలు ఆరోగ్యవంతులుగా తయారవుతారని, ఆహారం పిల్లలకు ఇవ్వాలని కోరారు. తల్లిపాలు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సి. హెచ్. రామలక్ష్మీ, జయలక్ష్మీ, అంగన్వాడీ కార్యకర్తలు సునీత, ఉషా, పద్మ, హేమ, రాజేశ్వరితో పాటు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

కేజీబివిలో చేనేత ప్రదర్శన

విశాలాంధ్ర-హిరమండలం : చేనేత వస్త్ర ప్రదర్శన సోమవారం హిర మండలం లోని కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం లో నిర్వహించామని ఎస్ ఓ సంపత రావు కృష్ణవేణి తెలిపారు, ఈ సందర్బంగా చేనేత కార్మికులు రాత్రినక పగలనక రేయింపగలు కష్టపడి చేనేత వస్త్రాలు, బేగులు మనదేశం గర్వించేలా తయారు చేస్తుంటారని, ఈ సందర్బంగా చేనేత కార్మికులు అందరికి ధన్యవాదములు చేశారు. ప్రతీ ఒక్కరు మనదేశంలో చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రాలను వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయునిలు, విద్యార్థునిలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సంఘాలను బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-మెళియాపుట్టి: గ్రామ సంఘాలను బలోపేతం చేయాలని స్త్రీనిధి మేనేజర్ సాయిరాం అన్నారు. మండల కేంద్రంలో గల స్థానిక వెలుగు కార్యలయంలో సోమవారం ఫైనాన్స్ మేనేజ్మెంట్ పై రెండు రోజుల శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే మన లక్ష్యమని కాబట్టి క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం అందించే రుణ సౌకర్యాలను క్షేత్రస్థాయిలో ప్రతి మహిళా సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. రికార్డులను పకడ్బందీగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్త్రీనిధి ఎంజీఎం సత్యనారాయణ, ఏసీ సుబ్బయ్యనాయుడు, ఏపీఎం లలిత వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా యుద్ధనౌక 'గద్దర్'కు సైకిత నివాళి



విశాలాంధ్ర-ఆమదాలవలస : ప్రజా గాయకుడు, రచయిత విప్లవ కవి, సమసమాజ పోరాటయోదుడు, గుమ్మడి విటల్ రావు గమ్మడి "గద్దర్ 'కి సైకత కన్నీటి నివాళులు అర్పిస్తూ మండలంలోని గాజులు కొల్లి వలస సంగమేశ్వర ఆలయం వద్ద గేదెల హరికృష్ణ సైకిత శిల్పాన్ని ఏర్పాటు చేశారు. ప్రజా యుద్ధనౌక గద్దర్ కు సైకిత శిల్పం ద్వారా ఘన నివాళులు అర్పించారు.

దూరదర్శన ప్రదర్శనలకు ఎంపిక

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక శ్రీ స్వేఛ్ఛా నృత్య తరంగిణి కూచిపూడి భరతనాట్యం జానపద నాట్య శిక్షణాలయం నాట్య కళాకారులకు అరుదైన అవకాశం లభించింది. కూచిపూడి విభాగంలో దూర దర్శన్ నిర్వహించిన బి గ్రేడ్ ఆడిషన్స్ నిర్వహించగా నృత్య తరంగిణి నాట్య గురువు మంగి దివ్య, సీనియర్ కళాకారుడు కరణం కుమార్‌ల ధరఖాస్తులు పరిగణన లోనికి తీసుకున్నారు. ఇద్దరినీ ఆడిషన్స్‌కు ఎంపిక జరిపినట్లు దూరదర్శన్ కూచిపూడి ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ ఆర్. రవీంద్ర రావు ఒక ప్రకటనలో తెలిపారని నాట్యాలయం అధ్యక్షులు కరణం గోవింద్ తెలిపారు. రామంతపూర్ దూరదర్శన్ కేంద్రంలో ఆగస్టు ఒకటి నుండి 31 తేదీ వరకు జరగబోయే ఈ పోటీల్లో ఒకొక్కరు 15 నిముషాలు నిడివితో రెండు సాంప్రదాయ పాటలు ప్రదర్శించనున్నారని తెలిపారు. ఈ సందర్బంగా ఇద్దరు కళాకారులను అకాడమీ అధ్యక్షులు గోవిందరావు, కోశాధికారి దాలమ్మ, ఇతర నాట్య కళాకారులు అభినందనలు తెలియజేశారు.

వీవోఏల 3 ఏళ్లు కాలపరిమితి సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలి

సీఐటీయు డిమాండ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : వివోఎల 3ఏళ్లు కాలపరిమితి సర్క్యులర్‌ను వెంటనే రద్దుచేయాలని, సి.బి.ఓ.హెచ్, ఆర్ పాలసీ అమలు చెయ్యాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వివోలమెర్జ్ ఆపాలని, అన్ని రకాల బకాయిలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అల్లు మహాలక్ష్మి కార్యదర్శి ఎన్.వి రమణ వీవోఏల యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వి.ధనలక్ష్మి జి.అరుణ శ్రీకాకుళం జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం న్ని డిమాండ్ చేశారు. సమావేశంను ఉద్దేశించి అల్లు మహాలక్ష్మి అరుణ ధనలక్ష్మి మాట్లాడుతూ వివోఎల ఉపాధిని దెబ్బతీసే 3సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ రద్దుచేయాలని గ్రామ సమాఖ్యల మెర్జ్ ఆపాలని, సంఘాలను విడగొట్టడం కలపడం లాంటి పనులు సెర్ప్ అధికారులే చేయడం సరైనది కాదని, వివోల మెర్జీ చేయటంవలన వేలాది మంది వివోఏలకు ఉపాధిపోతుందన్నారు. ఇది మానవ వనరులకు విఘాతం కలిగించటమేనని, వివోఏల ఉపాధికి నష్టం లేకుండా వివోల మెర్జు ఆపి, ఎక్కువ సంఘాలున్న వివోల నుండి తక్కువ సంఘాలున్న వివోలకు సర్దుబాటు చేయాలని, ఎటువంటి రాజకీయ జోక్యం ఉండకూడదని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో దుర్గ, సీతమ్మ, జగన్, అశిరినాయుడు, లక్ష్మి ద్రౌపతి, ప్రభావతి అనురాధ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల కూడా కందిపప్పు లేనట్లేనా..

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రస్తుతం కూరగాయల ధరలు పెరిగి పేద, మధ్య తరగతి ప్రజలు అల్లాడిపోతున్నారు. పప్పు ఉంటే ఎలాగో కాలం వెళ్లదీయవచ్చని ఆశిస్తున్న పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం రెండు నెలలుగా కందిపప్పు సరఫరా చేయటం లేదు. దీంతో మండలంలోగల 38 గ్రామపంచాయతీ పరిధిలగల రేషన్ కార్డుదారులు కందిపప్పు లేక ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా కొన్ని పంచాయతీల్లో ఈ నెల పంచదార కూడా పంపిణి లేదని డీలర్లు చెప్పడంతో కార్డు దారులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం నుంచి కందిపప్పు రాలేదని పౌరసరఫరాల శాఖ చేతులెత్తేసింది. జూన్, జూలై సరకు సరఫరా చేయలేదు. ఆగస్టు నైనా రాక పోతుందా అని ఎదురు చూస్తున్న కార్డుదారులకు నిరాశే ఎదురైంది. ఈ నెలలో పప్పు దిగుమతి లేక పంపిణీ చేయడం లేదని పౌరసర ఫరాల శాఖ అధికారులు చెప్పడంతో కార్డుదారులు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం రూ.65కు కందిపప్పు అందిస్తుండగా మార్కెట్లో కిలో కందిపప్పు రూ.150 పలుకుతోంది. అంత ధర వెచ్చించి కొనుగోలు చేసే స్తోమత లేక పేద వర్గాలు పచ్చడి మెతుకులతో కాలం వెళ్లదీ స్తున్నాయి. మార్కెట్ ధరకు, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసేదానికి రూ.85 తేడా ఉండటంతో కార్డుదారులు ప్రభుత్వం నుంచి వచ్చే కందిపప్పు కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం రెండునెలలుగా సరకు అందించడం లేదు. ఇప్పటికైన ప్రజాప్రతినిధులు స్పందించి రేషన్ కార్డుదారులకు కందిపప్పు, పంచదార సబ్సిడీపై పంపిణీ

నిబద్ధత, అంకిత భావంతో విధులు నిర్వహించండి

- కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన కలెక్టర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: నిబద్ధత, అంకిత భావంతో విధులు నిర్వహించండి జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో కారుణ్య నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ అందజేశారు. జిల్లాలో సచివాలయాలలో పని చేస్తున్న ఉద్యోగులు వివిధ అనారోగ్య కారణాలతో సర్వీసులో ఉంటూ మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు సచివాలయాలలోవివిధ శాఖల్లో కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు 4 గురికి అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ కార్యాలయాల్లో పనిచేస్తు కోవిడ్ తో మరణించిన వారి వివరాల నివేదికలు సత్వరం అందజేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఇంచార్జ్ డిఆర్ఓ మురళీ కృష్ణ, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ వెంకట్ రామన్, డిఆర్డిఏ పిడి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు చట్ట ప్రకారం పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: 'స్పందన' కార్యక్రమంలో వచ్చే అర్జీలను చట్ట ప్రకారం పరిష్కారం చూపి నిర్ణీత సమయంలోగా బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ జీఆర్ రాధిక పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ మండలాల ప్రజలు నుండి ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించేందుకు నిర్వహించిన 'స్పందన' కార్యక్రమంలో 32 మంది ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఎస్పీతో పాటు ఆదనపు ఎస్పీ విఠలేశ్వర్రావు, జె తిపేస్వామి ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదిదారులు తమ తమ అభ్యర్థనలను వ్రాతపూర్వకంగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

పార్టీ విజయానికి మనమంతా కష్టపడి పనిచేద్దాం

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు



విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి మనమంతా కష్టపడి పనిచేద్దామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆయన సోమవారం కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో కోటబొమ్మాళి పార్టీ నాయకులు, కార్యకర్తలు అచ్చెన్నాయుడుకు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. ఎన్నికలు దగ్గరపడుతున్నాయని ఇప్పటినుంచే కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లును పొందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అలాగే అచ్చెన్నాయుడు పార్టీ కార్యాయలంలో ఉన్నారన్న విషయం తెలుసుకన్న కార్యకర్తలు, నాయకులు జిల్లా నలుమూలలు నుంచి పెద్ద ఎత్తున ఆయన కలుసుకొని తమ సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన చేస్తుందని దీంతో ప్రతి ఒక్కరు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజలతో పాటు ప్రతీ కార్యకర్తకు, నాయకులకు టీడీపీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోరాడ గోవింద్, చిన్న గోవింద్, బోయిన ద్వారక, బోయిన వెంకటేశ్వరరావు, మెకానిక్ శ్రీను తదితరులు ఉన్నారు.

చేతి రాతలో టాపర్స్ విద్యార్థులు

విశాలాంధ్ర-హిరమండలం: ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిరమండలం విద్యార్థులకు చేతిరాత పరీక్షను సోమవారం నిర్వహించారు. ఈ పరీక్షలో పాఠశాలకు చెందిన 475 మంది విద్యార్థుల్లో 14 మంది టాపర్స్ గా నిలిచారు. ఇటువంటి చేతిరాత పరీక్ష ప్రతినెలా కూడా నిర్వహిస్తామని అందులో టాపర్స్ గా నిలిచిన వారికి బహుమతులు అందజేస్తామని తెలియజేశారు. విద్యార్థులకు చిన్నప్పటినుంచే మంచి రాత అలవాటు అవటం వలన పెద్దయిన తర్వాత సర్వీస్ కమిషన్ ఉద్యోగాలు గాని ఇతర పోటీ పరీక్షల్లో గాని ర్యాంక్స్ సంపాదించడానికి అవకాశం ఉంటుందని అందుకు పాఠశాల స్థాయి నుంచే మంచి చేతిరాత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని ప్రధానోపాధ్యాయులు తులగాపు కేశవరావు తెలియజేశారు. ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులకు పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ జి. కృష్ణవేణి అభినందనలు తెలియజేశారు. చేతిరాతలో ప్రావీణ్యం సంపాదించిన విద్యార్థులు బి. జోయ్ ప్రియ, సీహెచ్. స్రవంతి, పి.రాధిక, కే.బాల మాధురి, ఎం. హారిక, వై. హాసిని, శ్రీపాలిపండ, జే. యామిని, టి. షర్మిల, పి. కుసుమకుమారి, బి.మధురిమ, కావ్య శ్రీ, ఆర్. జినెయిల్, ఎ.శామ్యూల్. విద్యార్థులు ఉన్నారు.

చిరు ధాన్యాలతో ఆరోగ్యం

విశాలాంధ్ర,వజ్రపుకొత్తూరు : చిరు ప్రాయం నుండి చిరు ధాన్యాల వినియోగం పై అవగాహన కలిగించాలని, చిరు ధాన్యాలతోనే సంపూర్ణ ఆరోగ్యమని డాక్టర్ సుపర్ణ అన్నారు. సోమవారం పెద్దబొడ్డపాడులో జార్జ్ ఇనిస్టిట్యూట్ మరియు నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ హెల్త్ అండ్ కేర్ రీసెర్చ్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు స్థానికంగా పండించే పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిరు ధాన్యాల సాగు పై దృష్టి సారించాలని, చిరు ధాన్యాలతో ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. అంగన్వాడీ పిల్లలు, విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం లో చిరు ధాన్యాలు భాగంగా ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐహెచ్ఆర్ నుండి డాక్టర్ బాలాజీ, డాక్టర్ రేణుజాన్, ఆయుషి, షెహబు, సత్యనారాయణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ గంగమ్మ, సర్పంచ్ ఢిల్లీరావు, కార్యదర్శి సనపల దామోదర్, అంగన్వాడీ కార్యకర్తలు చంద్రావతి, మౌనిక, భాగ్యవతి, లలిత, పద్మ, లక్ష్మమ్మ, టి. దుర్యోధనరావు పాల్గొన్నారు.

ప్రజా వాగ్గేయకారుడు గద్దర్

విశాలాంధ్ర-పలాస: ప్రజావాగ్గేయకారుడు... గద్దర్ అని ఉద్దానం సాహితీ సాంస్కృతిక వేదిక సభ్యులు అన్నారు. సోమవారం వేదిక ఆధ్వర్యంలో గద్దర్ కు ఘనంగా నివాళులర్పించారు. ఆయన మృతికి సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆయన ఈ ప్రాంతంతో ఉన్న జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. కాశిబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సోమవారం సాయంత్రం సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉద్దానం సాహితి అధ్యక్షులు లండ రుద్రమూర్తి అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పలువురు వక్తలు ప్రసంగస్తూ శ్రీకాకుళం జిల్లాకు ముఖ్యంగా ఉద్దాన ప్రాంతానికి అతనికి ఉన్న సంబంధాన్ని గుర్తు చేస్తూ మాట్లాడారు. ప్రజా సమస్యలను తన అట పాట తో ప్రజల్లోకి తీసుకెళ్లి ముఖ్యనంగా యువతరాన్ని విప్లవోద్యమం వైపు నడిపించారని చెప్పారు. సామాన్యులను సైతం ప్రజా ఉద్యమ నాయకులుగా తయారుచేయ సామర్థ్యం గల గొంతు ఆయనదని కొనియాడారు. ఆయన వ్యక్తి కాదని ఉద్యమ స్రవంతిని చెప్పారు.ఒక పేద దళిత కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు చదువుకుని ఉద్యోగానికి కూడా రాజీనామా చేసి పూర్తి కాలము కార్యకర్తగా కళాకారునిగా తన జీవిత చివరాంకం వరకు ప్రజల కోసం అంకితం అయిన గొప్ప కళాకారుడు గద్దర్ కు ముందు తరువాత కూడా మరొకరు వస్తారని ధైర్యంగా చెప్పలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడమే ఆయనకిచ్చిన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిక్కోలు జగదీష్, నిశితసి రాజారావు, కుత్తుం వినోద్,శివజ్యోతి, తెప్పల కృష్ణ మూర్తి, బందారి కాళిదాసు, అందాల కోటేశ్వరరావు, సాలిన జోగారావు, గుమ్మిడి సాంబ మూర్తి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు లోపింటి తేజేశ్వరరావు, ఉర్నాన అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన వట్టి మాటలేనా..!

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : ప్రభుత్వం రాష్ట్రంలో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలించేందుకు చర్యలు చేపట్టినప్పటికీ బాల కార్మికుల వ్యవస్థ యదేచ్ఛగా కొనసాగుతుంది. మండలంలోని పారిశ్రామిక వాడైన కోటబొమ్మాళి, నిమ్మాడ తదితర గ్రామాల్లోని రైస్‌మిల్లులతో పాటు వివిధ రంగాలకు చెందిన గ్రానైట్ తదితర ఫ్యాక్టరీలతో పాటు, భవన నిర్మాణం, మెకానిక్ షెడ్యూలలో, ఎక్కువ శాతం బాల కార్మికుల చేత పనులు చేయిస్తున్నారు. దీనితో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన మీరు కారిపోతుంది. ప్రభుత్వ మాత్రం బడిఈడు పిల్లల్ని గుర్తించి బడిలో చేర్పించేందుకు చర్యలు చేపట్టినప్పటికీ పిల్లల తల్లిదండ్రులు వారిని బడిలో చేర్చేందుకు ఇష్టపడక వారిని కూలి పనులు వైపే మొగ్గు చూపుతున్నారు. నేటి విద్యార్థులే రేపటి పౌరులు దేశ భవిష్యత్తును వారంటూ నిర్దేశించే వారంటూ అధికారులు ప్రజాప్రతినిధుల మాటల ప్రసంగానికి పరిమితం అవుతున్నాయి. బాల కార్మికుల చట్టాలను అమలుచేయవలసిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కొంత మంది తల్లిదండ్రులను చిన్న వయసులను పోగొట్టు కొని వారికి ఏ ఆధారం లేక జీవనోపాధి కోసం కూలి పనులకు వెళ్లి బాల కార్మికులుగా మారిపోతున్నారు. చిన్నతనంలోనే పిల్లలు బాల కార్మికులు గా మారిబంగారం లాంటి భవిష్యత్తులను పాడు చేసుకుంటున్నారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్యను అందించి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దవలసిన ప్రభుత్వ సంకల్పం బాల కార్మిక వ్యవస్థతో వృధా అవుతుంది. ప్రభుత్వం బాల కార్మికుల కోసం కోట్లాది రూపాయల ఖర్చు చేసి ప్రవేశపెట్టిన ప్రత్యేక ప్రణాళికలు ఆశించిన ఫలితాలు సాధించలేక పిల్లలు బాల కార్మికులుగానే మిగిలిపోతున్నారు.

నాసా పోటీల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

- జాతీయస్థాయిలో నాసా ప్రథమ బహుమతి

విశాలాంధ్ర-అరసవల్లి : నాసా పోటీల్లో శ్రీకాకుళం మహాలక్ష్మీ నగర్ కాలనీ శ్రీ చైతన్య విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి ప్రథమ బహుమతి గెలుచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలో వున్న శ్రీచైతన్య పాఠశాలలో నాసా సెటిల్మెంట్ అవార్డుల కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గత ఏడాది జాతీయస్థాయిలో పాఠశాలలో నిర్వహించిన అంతర్ సృష్టి ట్రైకోమా, నిర్వాణా స్పేస్ కోలనీ ప్రాజెక్టులలో 48మంది విద్యార్థులు ఈ రెండు ప్రాజెక్టులు చేయగా,అందులో 13 మంది విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు జాతీయస్థాయిలో ప్రథమ, తృతీయ బహుమతులు గెలుచుకొన్నారని పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.రాంప్రసాద్ పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన అభినందన సభా కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశిస్తూ," శాస్త్రీయ దృక్పథం మరియు సృజనాత్మకతా శక్తితో మన విద్యార్థులు చేసిన ఈప్రాజెక్టులు జాతీయస్థాయిలో ఎంపికై, అవార్డులు గెలుచుకోవడం చాలా హర్షించ దగ్గ విషయమని, విద్యార్థినీ,విద్యార్థుల ప్రతిభను వెలికి తీయడంలో, వారిని ప్రోత్సహించడంలో శ్రీచైతన్య ఎప్పుడూ ముందే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల ఏ.జి.యం ఎం.వి. సురేష్, ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ ఎ.బాల రాజు, శ్రీ కాకుళం జిల్లా శ్రీ చైతన్య పాఠశాలల రీజియన్ ఇంచార్జి ఎస్.రామి నాయుడు, జోనల్ అకడమిక్ డీన్ పి.మోహన్ బాబు,వైస్ ప్రిన్సిపాల్ వి.ఇంద్ర మౌళి, పాఠశాల అకడమిక్ డీన్ సి.హెచ్.శ్రీనివాస్, ఐ.పి.ఎల్ ఇంచార్జి బి.జనార్ధన్, సిబ్యాచ్ ఇంచార్జి ఎస్.లక్ష్మీకాంత్, ఎం.బ్యాచ్ ఇంచార్జి టి.రామ్మోహన్,ఎస్ బ్యాచ్ ఇంచార్జి బి.ప్రసాద్, నాసా ఇంచార్జి డి.వి.సత్య నారాయణ, ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థినీ, విద్యార్థులు ఆద్యంతం పాల్గొని విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలియ జేశారు.

నేటి నుంచి పంచాయితీ ఉప ఎన్నిక నామినేషన్లు స్వీకరణ

విశాలాంధ్ర-ఆమదాలవలస : గ్రామపంచాయతీ ఉప ఎన్నికలకు ఖాళీగా ఉన్న సర్పంచ్, వార్డు మెంబర్ లకు మంగళవారం నుంచి నామినేషన్ స్వీకరించనున్నట్లు ఎంపీడీవో వాసుదేవరావు తెలిపారు. మండలంలో అక్కివరం గ్రామ సర్పంచ్ గురుగుబెల్లి సూరమ్మ జూన్ ఆరో తేదీ 2022లో అనారోగ్య కారణంగా మృతి చెందింది. కలివరం రెండవ వార్డు రెల్ల ఆదిలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందారు. కొరపాం నాలుగో వార్డు ఎం అరుణ కుమారి 2021 మే నెలలో వార్డు నెంబర్ 10 కి రాజీనామా చేసిన కారణంగా ఉప ఎన్నిక జరుగుతుంది. ఇందుకు సంబంధించి పదో తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, 11వ తేదీన నామినేషన్ల పరిశీలన ఉంటుందన్నారు. అలాగే 12వ తేదీన తిరస్కరించిన వాటిని ఆర్డిఓ ఆఫీస్ లకు పంపునున్నామని, అప్పీల్ అథారిటీ ద్వారా 13వ తేదీన పరిష్కరించబడినన్నారు. ఉపసంహరణకు ఆఖరి తేదీ 14 ఆగస్టు కావడంతో ఆరోజు మధ్యాహ్నం పోటీలో ఉన్న తుది జాబితా అని విడుదల చేస్తామన్నారు.19వ తేదీన ఉదయం ఏడు నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉప ఎన్నిక పోలింగ్ జరుగుతుందని వివరించారు. అదే రోజు సాయంత్రం కౌంటింగ్ అనంతరం గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించ నున్నామని తెలిపారు. అలాగే బూర్జ లంకాం గ్రామంలో మామిడి వెంకు నాయుడు మృతి కారణంగా కాళీ ఏర్పడింది. అక్కడ కూడా ఉపయోగ జరగనున్నదని ఎంపీడీవో మునగవలస రవి కుమార్ తెలిపారు. సరుబుజ్జిలి మండలంలో బప్పడం సర్పంచ్ మృతి కారణంగా కాళీ ఏర్పడిందని అక్కడ కూడా ఉప ఎన్నిక జరగనుందని ఎంపీడీవో వివరించారు.

టీటీడీ చైర్మన్‌గా భూమన నియామకం హిందూ సమాజానికి ద్రోహమే

- క్రైస్తవమత అనుకూలకులకే టీటీడీ చైర్మన్ పదవి
- శ్రీనివాసానంద ఆగ్రహం

విశాలాంధ్ర-పొందూరు : పవిత్ర తిరుమల తిరుపతి దేవస్థానం నూతన చైర్మన్ గా భూమన కరుణాకరరెడ్డి నియామకం వైసీపీ ప్రభుత్వం హిందూసమాజాన్ని అవమానించడమేనని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాధుపరిషత్ అధ్యక్షులు. ఆనందాశ్రమ పీఠాదిపతి స్వామి శ్రీనివాసానంద అన్నారు. మండలం కృష్ణాపురంలో, ఆనందాశ్రమంలో సోమవారం స్వామీజీ విలేఖరులతో మాట్లాడారు. కుమార్తె వివాహాన్ని ఇంటివద్దే క్రిష్టియన్ మత ఆచారం ప్రకారం చేసిన కరుణాకరరెడ్డి క్రిష్టియన్ ఆచారాన్ని గౌరవించారని అటువంటి వ్యక్తికి హిందువులు కలియుగ దైవంగా భావించే వెంకటేశ్వరుడు కొలువుండే తిరుమల చైర్మన్‌గా కరుణాకరరెడ్డిని నియమించి టీటీడీ పవిత్రతను నాశనం చేయడమేనని అన్నారు. గతంలో క్రైస్తవమత కార్యక్రమంలో పాల్గొని హిందూమతాన్ని కించపరిచేలా మాట్లాడిన వైవి సుబ్బారెడ్డికి టీటీడీ చైర్మన్ పదవిని ఇవ్వడం, ఇపుడు కరుణాకరరెడ్డిని చైర్మన్ చేయడం దారుణమని విమర్శించారు. క్రైస్తవమతానికి ప్రాధాన్యతనిస్తూ హిందూ మతాన్ని కించప రచడంలో జగన్మోహనరెడ్డి ముందుంటారని చెప్పడానికి ఈ నియామకమే పెద్ద ఉదాహరణ అన్నారు. నిఖార్సైన హిందువును టీటీడీ చైర్మన్ గా చేయాల్సిందిపోయి క్రైస్తవ ఆచారాన్ని ఆచరించిన వారిని, ప్రోత్సహించినవారిని చైర్మన్ గా చేయడంపై హిందువులు. సంఘటితం కావాలని కోరారు. కోట్లాదిమంది భక్తులు మనోభావాలు దెబ్బతిన్నా జనం కన్నా క్రిష్టియన్ అయిన జగన్ కు తన కుటుంబం, భందువుల ప్రయోజనాలే ముఖ్యమన్నారు. ఇప్పటికైనా ఈ దుర్మార్గాలపై పోరాటం చేయడానికి స్వామీజీలు, పీఠాదిపతులు, భక్తులు ఏకంకావాలని కోరారు.

ఆర్అండ్ఆర్ కాలనీకి శంకుస్థాపన చేసిన అధికారులు

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, ఇన్చార్జి వాణి గైర్హాజరు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్వాసితులకు నౌపడ లో నిర్మించనున్న ఆర్ అండ్ ఆర్ కాలనీ కు ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. నౌపడలోని పలువురు రైతులు వద్ద 55 ఎకరాలు సేకరించి 35 కోట్లతో అధునాతన వసతులతో కాలనీ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనికై ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, టెక్కలి వైసిపి ఇన్చార్జి దువ్వాడ వాణి సోమవారం ఉదయం 10 గంటలకు భూమి పూజ చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. అయితే సోమవారం అనూహ్యంగా నిర్వాసితులు గాని, స్థానిక నాయకులు గానీ హాజరు కాకపోవడంతో టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి భూమి పూజ చేసి వెళ్లిపోయారు. ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, టెక్కలి వైసిపి ఇన్చార్జి వాణి గైర్హాజరు కావడంతో శంకుస్థాపనకు వచ్చిన పలువురు నాయకులు కార్యకర్తలు, నైరాస్యంతో వెనురిగారు. నౌపడలో ఆర్అండ్ఆర్ కాలనీ శంకు స్థాపనకు హాజరు కావాలని మూలపేట, విష్ణు చక్రంలో ఆదివారం దండోరా వేయించారు. నిర్వా సితులు శంకుస్థాపనకు రప్పించేందుకు ఏర్పాట్లు చేశారు. ఈమేరకు ఆర్అండ్ఆర్ కాలనీవద్ద నిర్వా సితులతో మాట్లాడేందుకు అధికారులు సమావేశం ఏర్పాటు చేశారు. కానీ మూలపేట సర్పంచ్ జీరు బాబురావు కు శంకుస్థాపన సమాచారం ఇవ్వకపోవ డంతో నిర్వాసితులు ఎవరు సమావేశానికి హాజరు కాలేదు. కనీసం ఆర్ అండ్ ఆర్ కాలనీకి భూములు ఇచ్చిన నౌపడ రైతులకు, నౌపడ ప్రజా ప్రతినిధులకు సమాచారం ఇవ్వలేదు. దీంతో ప్రజలు లేకుండానే అధికారులు శంకుస్థాపన చేసారు.

కృష్ణదాస్‌కు చేనేత సంఘం సన్మానం

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక ఆదివారపు పేటలో సోమవారం శ్రీ చౌడేశ్వరీ డబ్ల్యుసిఎస్ దేవంగా సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే, జిల్లా వైసిపి అధ్యక్షులు, ధర్మాన కృష్ణదాస్‌కు ఘనంగా సన్మానం చేశారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత సంఘం ప్రతినిధి, వట్టి వెంకట గణేష్‌కుమార్ మాట్లాడుతూ చేనేత కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ చౌడీశ్వరీ దేవాంగుల సంఘం ప్రతినిధులు, యనుకోటి నీలకంఠం, ఉప్పు గణపతి, మణిము శివ, మత్సా జయశంకర్, మొర్రి సోమేశ్వరరావు, తుతిక అప్పారావు, కోనపాల మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న చేపేనపేట మహిళలు

విశాలాంధ్ర-ఆమదాలవలస : మండలం ప్రకృతి వ్యవసాయ విభాగంలో భాగంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి చేపేనపేట గ్రామంలోని కొంతమంది మహిళా కూలీలు ప్రకృతి వ్యవసాయానికి తమ వంతు కృషి చేస్తున్నారు. వారు ప్రతి సంవత్సరం ఖరీఫ్ లో గ్రామాల్లోని వరి సాగుకు నాట్లు వేస్తుంటారు. కానీ గత సంవత్సరం నుండి కూడా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కి ఎంతో సహాయ సహకారాలను అందిస్తున్నారు. సిబ్బంది చెప్పిన విధంగా రైతులతో వరి పంటలో లైన్స్ శోయింగ్ పద్ధతిలో వరి నాట్లు వేయడంలో వీరి యొక్క శ్రమ చాలా ఉంది. సాధారణ పద్ధతిలో వరి నాట్లు వేసుకుంటే వీళ్లకు శ్రమ లేకుండా రోజువారి కూలీ కూడా ఎక్కువ గిట్టుబాటు అవుతుంది. కానీ ప్రకృతి వ్యవసాయంపై ఉన్న ఆసక్తితో వీళ్ళు వరుస క్రమంలో నాట్లు వేయడంలో ఎంతో శ్రమ ఉన్న అలాగే రోజువారి కూలి కూడా తగ్గినప్పటికీ సిబ్బంది చెప్పిన విధంగా నాట్లు వేస్తున్నారు. గ్రామంలో ఇటువంటి మహిళా కూలీలు ఉండడం మా అదృష్టంగా భావిస్తున్నామని సిబ్బంది చిరంజీవి, సురేష్ వీళ్ళు అభినందనలు తెలియజేస్తున్నారు.

స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర-మెళియాపుట్టి : జిల్లా కేంద్రంలో స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కు పెద్దపద్మాపురం ఎంపీటీసీ ప్రతినిధి ఉర్లాన ఋషి ఫిర్యాదు చేశానన్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వారికి కలిసి గ్రామంలో ప్రభుత్వ స్థలంలో ఓ వ్యక్తి అక్రమ నిర్మాణం చేపట్టారని ఇదే విషయమై గతంలో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ విషయమై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వారికి కోరినట్లు ఆయన తెలియజేశారు.